క్లుప్తంగా

'రూపా రాజా'లో జాతీయ గణిత దినోత్సవం



నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ధర్మవరం రూరల్: నాగలూరు వద్ద వున్న రూపా రాజా పీసీఎంఆర్ పాఠశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతు శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందన్నారు. విద్యార్థులు వివిధ నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూపారాజ కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



మెడల్స్, పతకాలు సాధించిన విద్యార్థులతో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ధర్మవరం అర్బన్: ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ రీజనల్ మీట్–24లో ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌బాబు తెలిపారు. కళాశాలలో శనివారం ప్రతిభ చూపిన క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన పోటీల్లో ధర్మవరం విద్యార్థులు వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్ మహిళలు, 100 మీటర్లు, 200 మీటర్లు పరుగు పందెంలో బంగారు పతకాలను సాధించారని తెలిపారు. వీరు జనవరి 28, 29 ,30 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు. విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సాహమందించిన అధ్యాపకులు రాజేష్, హరిబాబు, జానకి, ఉమమహేశ్వరి, సుశీల, రాకేష్‌ను ప్రిన్సిపాల్ అభినందించారు.

పరామర్శ



ఆవుటాల రమణారెడ్డిని పరామర్శిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

పుట్టపర్తి టౌన్: మోకాళ్లకు శస్త్ర చికిత్స చేయించుకున్న విశ్రాంతి తీసుకుంటున్న జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు మాజీ చైర్మన్ ఆవుటాల రమణారెడ్డిని శనివారం జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పరామర్శించారు. పట్టణంలోని రమణారెడ్డి ఇంటికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆమె ఆరా తీశారు.

చెత్తకుప్పల తొలగింపు



చెన్నేకొత్తపల్లి సమీపంలో జాతీయ రహదారి పక్కన చెత్తను శుభ్రం చేస్తున్న పంచాయతీ కార్మికులు

సాక్షి ఎఫెక్ట్..

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రానికి సమీపంలోని 44వ నంబర్ జాతీయ రహదారి పక్కన చెత్తకుప్పలు, వ్యర్థాలు పేరుకుపోయాయి. ఈ విషయంపై శనివారం సాక్షి దినపత్రికలో చెత్తకుప్పలు.. ముప్పుతిప్పలు శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి నారాయణ స్వామి వెంటనే పారిశుధ్య కార్మికులతో ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, ఇతర చెత్తను తొలగించారు. ఈ ప్రాంతంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి వెల్లడించారు.

పాఠశాలకు కంప్యూటర్లు అందజేత



పాఠశాలకు కంప్యూటర్లు అందజేసిన ఎస్‌బీఐ సిబ్బంది

నల్లచెరువు: బోనేపల్లి మండల పరిషత్ పాఠశాలకు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో శనివారం కంప్యూటర్లు, ట్యాబులు, చైర్లు అందజేశారు. విద్యార్థుల సౌకర్యార్థం వాటిని అందజేసినట్లు ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ శశిధర్ కుమార్ ఆర్ ఎసీసీ చీఫ్ మేనేజర్ శ్రీహరి, తనకల్లు ఎస్‌బీఐ మేజర్ ఎస్ మురళీ కుమార్ తెలిపారు.

సంక్షేమ సారథి వైఎస్ జగన్



పుట్టపర్తి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



చెన్నేకొత్తపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుల సంబరాలు

కదిరిటౌన్: తన ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి సంక్షేమ సారథిగా నిలిచారని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. శనివారం మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా పార్టీ కార్యాలయం, వేమారెడ్డి సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 60 మంది యువకులు రక్తదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా, రాష్ట్ర ప్రధానకార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, సీఈసీ సభ్యులు పూలశ్రీనివాసరెడ్డి, లీగల్‌సెల్ జోనల్ ఇన్‌ఛార్జ్ లింగాల లోకేశ్వరరెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, వైఎస్సార్‌సీపీ యువనేతలు ప్రణీత్‌కుమార్‌రెడ్డి, బి.ఎస్.అఖిల్, కౌన్సిలర్లు కృపాకరరెడ్డి, రజితమ్మ, ఖాశీం,రాంప్రసాద్, ఎంపీపీ తోట అమర్నాథరెడ్డి, జెడ్పీటీసీ బుక్కేరాధాబాయి, వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బత్తలపల్లి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేశారు. రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కోటి సురేష్, సర్పంచులు అక్కిం కాశమ్మ, అక్కిం దామోదర్, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, మాజీ సర్పంచు గోపీ, రాంభూపాల్ రెడ్డి, వెంకటరంగారెడ్డి, బండి నాగభూషణ, సంద్రా రామకృష్ణ, యోగానందాచారీ, వక్కల శంకరయ్య, జిలానీ, మీ సేవ షేక్షావలి, జమాల్, బోయపాటి సూరీ, చంటి, ఆదెప్ప, బండి వీరనారప్ప, కోడేకండ్ల పెదయ్య, దినేష్‌కుమార్‌రెడ్డి, కమతం శంకర్, వెంకటకృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, మల్లిరెడ్డి, చెన్నారెడ్డి, నాగిరెడ్డి, కుమ్మర పోతలయ్య, సోము, నరసప్ప, కొంకా ప్రసాద్, గవ్వల రమేష్, అజయ్, కురుబ పోతలయ్య, సాకే కిరణ్ వ్యాపారం పెద్దప్ప, మాలగుండ్ల శ్రీనివాసులు, బండి ఆదినారాయణ, సూరీ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కొడేకండ్లలో మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

తనకల్లు: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కసనానివారిపల్లి, మండ్లిపల్లి గ్రామాల్లోనూ యువకులు మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ హిమధర్‌రెడ్డి, నాయకులు కరెంట్ సూరి, అశోక్ రెడ్డి, నరసింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రామ్‌దేశాయ్, గణేష్‌రెడ్డి, తబ్రేజ్, బీఎస్ కలాం, నరేంద్ర, శంకర్‌రెడ్డి, లక్ష్మయ్య, నిజాం, బాబ్‌జాన్, బాబాఫక్రుద్దీన్, సిద్దారెడ్డి, రహంతుల్లా, బాబ్‌జాన్, పూల శీనా, చంద్రమోహన్, చిదానందరెడ్డి, యశ్వంత్‌రెడ్డి, ప్రకాష్, రెడ్డి, లక్ష్మీరెడ్డి, రామకృష్ణ, రామమోహన్, రమణారెడ్డి, శ్రీరాములు, రఘునాథ్‌రెడ్డి, లడ్డు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్ పక్కన గల వైఎస్సార్ విగ్రహం వద్ద శనివారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్ర బాస్కర్ రెడ్డి, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. తొలుత కన్వీనర్ పయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫినాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ ఓబులరెడ్డి, మాజీ సర్పంచ్‌లు సూర్యనారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సురేంద్రారెడ్డి, సర్పంచ్‌లు కొండారెడ్డి, మల్లినాయుడు, అగ్రిబోర్డు చైర్మన్ చెన్నక్రిష్ణారెడ్డి, యూత్ కన్వీనర్ ఉత్తారెడ్డి, రైతు సంఘం శివారెడ్డి, నాయకులు శ్రీదర్‌రెడ్డి, మర్రిరామయ్య, యరమరెడ్డి, శంకర్‌రెడ్డి, వెల్డింగ్ బాషా, షర్పోద్దీన్, రోశిరెడ్డి, విశ్వనాథరెడ్డి, సూరిరెడ్డి, ఓబులరెడ్డి పాల్గొన్నారు.

ఎన్పీకుంట: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక వైఎస్సార్ కూడలి వద్ద వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, సీనియర్ నేత ఆవుల బాలక్రిష్ణ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సుబహాన్, గ్రామ కన్వీనర్ అస్లం, ఉపసర్పంచులు సోమశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాయకులు ఆదినారాయణరెడ్డి, తిరుమలనాయుడు, రఘువయ్య, అల్లాబక్షు, శ్రీరాములు, బయారెడ్డి, క్రిష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి, రామచంద్ర, ఆటోకిష్ట, ఆదెప్పనాయుడు, నారాయణస్వామి, జయరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, శేఖర్‌నాయుడు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల కేంద్రంలోని వైఎస్సార్ కూడలి వద్ద వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. మాజీ ఎంపీపీ జగన్మోహన్, మాజీ జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, సొసైటీ అధ్యక్షుడు ఎస్పీహైదర్‌వలీ, సర్పంచ్ నాగభూషణంరెడ్డి, నాయకులు ప్రతాపరెడ్డి, రామాంజులరెడ్డి, హుస్సేన్‌పీరా, ఫారుక్, ఆసిఫ్‌అలీ, బహావుద్దీన్, రామక్రిష్ణారెడ్డి, మైనుద్దీన్, మదార్‌వలీ, శంకర్‌నాయుడు, ఉత్తన్న, జయప్ప, చలపతి, నాగరాజు, శివారెడ్డి, గంగాధర్, మహమ్మదాలీ, హరిప్రసాద్‌రెడ్డి, రామక్రిష్ణ, కొండయ్య పాల్గొన్నారు.

నల్లచెరువు: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నేతలు భారీ ర్యాలీ చేపట్టారు. వైఎస్సార్ సర్కిల్లో కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ అనిత విశ్వనాథ్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దశరథనాయుడు, సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, సర్పంచులు పంచరత్నమ్మ, శ్రీనాథ్‌రెడ్డి, విష్ణు, యూసుఫ్, ఎంపీటీసీలు నరసింహారెడ్డి, లక్ష్మీదేవి, భాస్కర్‌రెడ్డి, సుమియ పాల్గొన్నారు.

పుట్టపర్తి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం బుక్కపట్నం తేరు కూడలిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేత స్నేహిన్‌రెడ్డి, బుక్కపట్నం సర్పంచ్ నాగలక్ష్మమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సిద్దరాంపురం సర్పంచ్ రమణయ్య, బుక్కపట్నం సొసైటీ అధ్యక్షుడు ఆవుటాల రామలింగారెడ్డి, మండల మైనార్టీ కన్వీనర్ కదీర్, మండల బూత్ లెవల్ మేనేజర్ పతంజలి, నీలూరి ఈశ్వర్,నారాయణస్వామి,పూలకుంట్ల శీనా, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బుక్కపట్నం మండలం జానకంపల్లిలో అన్నదానం నిర్వహించారు. పాముదుర్తి వెంకటాపురంలో వేడుకలు జరిగాయి.

పుట్టపర్తి టౌన్: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డీఎస్ కేశవరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా భారీ కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకొన్నారు. మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, పట్టణ మండల కన్వీనర్లు రంగారెడ్డి, నరసారెడ్డి, మెప్మా మాజీ అధ్యక్షురాలు సాయిలీల, కౌన్సిలర్లు సాయిగీత, చెరువుభాస్కర్‌రెడ్డి, పవన్ కుమార్, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, నాయకులు మాధవరెడ్డి, గంగాద్రి, రమణారెడ్డి, హనుమంతరెడ్డి, కవిత, కుమారి, రఘునాధరెడ్డి,నాగిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, నరసింహులు, భాస్కర్‌రెడ్డి, భాస్కర్, చంద్రశేఖర్‌రెడ్డి, ధనుంజరెడ్డి, భువనేశ్వర్‌రెడ్డి, నాగిరెడ్డి, రాంజీనాయక్, నరశింహారెడ్డి, మనోహర్‌రెడ్డి, సోముశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓడీచెరువు: మండల కేంద్రంలోని వైఎస్సార్ కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్ బాషా, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, లక్ష్మీరెడ్డి, వెంకటరంగారెడ్డి, రామసుబ్బారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆనంద్‌రెడ్డి, హనుమంతరెడ్డి, బైరిశెట్టి, బాబాజాన్, ఎస్సీసెల్ రామాంజినేయులు, రఘు, జానీబాషా, సర్పంచ్‌లు, జగన్‌మోహన్‌చౌదరి, తొట్లి రంగారెడ్డి, గోవింద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం స్థానిక దివ్యాంగుల పాఠశాల చిన్నారులకు వైఎస్సార్‌సీపీ నాయకులు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఎంపీపీ మీనుగ నాగమ్మ, జెడ్పీటీసీ గోసే నాగార్జున, మండల కన్వీనర్ కర్రాహనుమంతరెడ్డి, సర్పంచులు మీనుగ నాగరాజు, రామ్మూర్తి, సిద్దన్న, రాజేష్, ఓబిరెడ్డి, చెన్నకేశవ్, వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, ముత్యాలు, రామాంజనేయులు పాల్గొన్నారు.

కనగానపల్లి: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద జగన్ బర్త్‌డే కేక్ కట్ చేశారు. స్థానిక ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మారుతిప్రసాద్, ఎంపీపీ భాగ్యమ్మ భర్త నాగముని, మాజీ జెడ్పీటీసీ అంకె లక్ష్మన్న, వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు గంగుల సుధీర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ ప్రభాకర్, యూత్ కన్వీనర్ అశోక్, మండల నాయకులు పెద్దిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మాధవరాజులు, మాధవరెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక యూత్ నాయకులు సీ.రవి, కుళ్లాయప్ప యూత్ నాయకులు భూపాల్‌రెడ్డి, ఆదినారాయణ, సూర్యనారాయణరెడ్డి, రవీంద్రపాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చెన్నేకొత్తపల్లిలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద పార్టీ అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ గోవిందరెడ్డి, ఎంపీపీ అంజలి, కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, నాయకులు పవన్‌కుమార్ రెడ్డి, ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, డోలా రామచంద్రారెడ్డి, మాడెం ప్రకాష్‌రెడ్డి, తాతిరెడ్డి, జయరామిరెడ్డి, సర్పంచులు చెన్నారెడ్డి, జయరెడ్డి, రామాంజనేయులు, ఓబులేసు, వెంకట్రామిరెడ్డి, కిష్ట, సుబ్బిరెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అమడగూరు: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు అమడగూరు బస్టాండులోని వైఎస్సార్ విగ్రహం ఎదుట భారీ కేక్ కట్ చేసి, స్వీట్లను పంచిపెట్టారు. మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భర్త శివశంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, టౌన్ కన్వీనర్ సుధాకర్‌రాజు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం స్థానిక బస్ షెల్టర్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్డు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, సర్పంచ్‌లు వెంగల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శివారెడ్డి, నేతలు చంద్రాయుడు, భాస్కర్, వెంకటేశ్వర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, కిరణ్‌మోహన్ రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, రామక్రిష్ణ పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

నల్లమాడ: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం స్థానిక వైఎస్సార్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోదరుడు, వైఎస్సార్ సీపీ నేత దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద శాతం ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, సర్పంచ్‌లు బొజ్జినాయక్, ప్రసాద్, కుళ్లాయప్ప, లింగమూర్తి, ఆనంద్‌నాయక్, మంగేనాయక్, నరసింహమూర్తి, నాగరాజునాయుడు, మాజీ సర్పంచ్ కే. రవిచంద్రారెడ్డి, ఎంపీటీసీలు శివారెడ్డి, మహబూబ్‌బాషా, కేశప్ప, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ర సూల్, మార్కెట్ యార్డు డైరెక్టర్ గంగిశెట్టి, జిల్లా నేతలు మోదీనమ్మ, చిన్నాదేవి, కమలాకర్‌నాయుడు, యర్ర సూరి, ఎంసీ జయపరెడ్డి, కె. శ్రీనివాసరెడ్డి, ప్రతాప్‌నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం కొత్తచెరువులోని నాలుగు రోడ్ల కూడలి వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి మండల మాజీ చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, జెడ్పీటీసీ గంగాదేవి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ, జిల్లా కార్యవర్గం సభ్యుడు వాల్మీకి శంకర్, కాపునాడు జిల్లా ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ సూరి, సర్పంచ్ నాగరాజు, వైస్ సర్పంచ్ యుగంధర్, వైస్ ఎంపీపీ సరళ, టౌన్ కన్వీనర్ భాస్కర్, ట్రేడ్ యూనియన్ నాయకులు ఎల్లప్ప, రవి, తిప్పారెడ్డి, శ్రీనివాసులు, వెంకటేసు, కేశవరెడ్డి, నారాయణస్వామి, మోహన్, చౌరెడ్డి, హరిప్రసాద్, రామాంజనేయులు, వెంకటరాముడు, పెద్దన్న, మారుతి, కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, చంద్రాయుడు, విజయకుమార్, రమణారెడ్డి, రఫీ, ప్రకాశ్, ఆయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వైఎస్ జగన్

ధర్మవరం: పేదల అభ్యున్నతి కోసం కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పెన్నిధిగా మారారని వైఎస్సార్‌సీపీ నేత కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం స్థానిక మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంభరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అంటే ఇలా ఉండాలనే విధంగా రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చిన నాయకుడు వైఎస్‌జగన్ అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అరాచకాలకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. ధర్మవరంలో మునుపెన్నడూ లేని దారుణమైన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. భవిష్యత్‌లో వచ్చేది జగనన్న ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు, పాటు 40వార్డుల కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడిమర్రి: మండల కేంద్రంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న రాష్ట్రంలో జనరంజక పాలన సాగించారన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, నాయకులు తాడిమర్రి రమణారెడ్డి, సల్లాపురం బాలరమణారెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, అల్లే సాయినాథ్‌రెడ్డి, ఆర్వేటి కాటమయ్య, తాడిమర్రి శ్రీధర్‌రెడ్డి, జొల్లిరెడ్డి రామన్న, శంకర్‌రెడ్డి, హనుమంతు, ఎంఎల్ నరసింహులు, సన్నప్పయ్య, రామాపురం, ఆత్మకూరు, నార్సింపల్లి సర్పంచులు కుంటాల పుల్లయ్య, శెట్టిపల్లి వెంకటనారాయణరెడ్డి, మంజుల నారాయణస్వామి పాల్గొన్నారు.



కదిరి టౌన్: రక్తదానంలో పాల్గొన్న యువకుడిని అభినందిస్తున్న నాయకులు



బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు అందిస్తున్న మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, ఎంపీపీ



తాడిమర్రిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



తనకల్లులో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు



ఎన్పీకుంటలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



తలుపులలో..



ఓడీచెరువులో జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కార్యకర్తలు, అభిమానులు



గాండ్లపెంటలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



బుక్కపట్నం మండలం జానకంపల్లిలో అన్నదానం నిర్వహిస్తున్న నాయకులు



నల్లమాడలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేత దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి తదితరులు



కొత్తచెరువులో కేక్ కట్ చేస్తున్న నాయకులు



నల్లచెరువులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రామగిరిలో దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేస్తున్న నాయకులు



ముదిగుబ్బలో రోగులకు బ్రెడ్డు పంపిణీ చేస్తున్న నాయకులు



కనగానపల్లిలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు

సంక్షిప్త సమాచారం

విద్యార్థి అదృశ్యం

కదిరి అర్బన్: పట్టణంలోని వీవర్స్ కాలనీలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్ విద్యార్థి అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. పదో తరగతి విద్యార్థి జగదీష్‌నాయక్ శుక్రవారం రాత్రి హాస్టల్‌లో తోటి విద్యార్థి సెల్‌ఫోన్ తీసుకుని హైదరాబాద్‌లో ఉన్న తన అమ్మమ్మతో మాట్లాడాడు. అనంతరం తనకు చదువుకోవడం ఇష్టం లేదని తన అమ్మమ్మ వద్దకు వెళ్తానని తోటి విద్యార్థులతో చెప్పాడు. ఉదయం నుంచి కనిపించకుండా పోయాడు. దీంతో హాస్టల్ వార్డెన్ జయరామిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేశామని, విద్యార్థి ఆచూకీ తెలిసిన వారు తన సెల్ నంబర్(9440796852) లేదా హాస్టల్ వార్డెన్ నంబర్(7780732031)కు సమాచారం అందించాలని సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బత్తలపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలు.. శుక్రవారం అనంతపురం కదిరి జాతీయ రహదారిపై రామాపురం వద్ద టైరు పేలి వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్న సంఘటనలో ధర్మవరం మండలం నాగలూరు గ్రామానికి చెందిన ముత్యాలప్ప(52) తీవ్రంగా గాయపడిన విషయం విధితమే. బాధితులు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు.

సజావుగా 'ప్రజా వేదిక'

తలుపుల : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఎంపీడీఓ రామునాయక్ అధ్యక్షతన ప్రజా వేదిక(బహిరంగ సభ) కార్యక్రమం నిర్వహించారు. విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, ఎంఎస్‌డీ శివశంకర్, నాగేశ్వర్‌రావు, ఏపీడీ రమేష్‌బాబు హాజరయ్యారు. ముందుగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలో వెల్లడైన అంశాలను వివరించారు. మండలంలోని 17 పంచాయతీల్లో రూ.12,96,93,935తో వివిధ రకాల పనులు చేపట్టగా అందులో రూ.5,35,061 అవకతవకలు జరిగినట్లు గుర్తించి అధికారులు రికవరీకి ఆదేశించారు.

వివాహిత ఆత్మహత్య

నల్లచెరువు: మండల కేంద్రంలోని విజయలక్ష్మి కాలనీకి చెందిన మౌనిక (25) అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆటో డ్రైవర్ శ్రీకాంత్ భార్య మౌనిక శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుంది. కాసేపటి తర్వాత కుటుంబ సభ్యులు గమనించి ఆమెను కిందకు దించి కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స తర్వాత వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యంకోసం అనంతపురం సర్వజనాస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మౌనిక మృతి చెందింది.

వైద్యాధికారుల ఆకస్మిక తనిఖీ

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి, ఎనుములపల్లి పీహెచ్‌సీలను శనివారం ఉదయం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగేంద్రనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను, వ్యాధి నిరోధక టీకాలను పరిశీలించారు. అనంతరం బ్రాహ్మణపల్లి, చిత్రావతి రోడ్డులో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నివేదిత ఎనుములపల్లి అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందించి ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూడాలన్నారు. డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ భవ్య, సీహెచ్‌ఓ నగేష్ పాల్గొన్నారు.

వ్యక్తి బలవన్మరణం

ఎన్పీకుంట: అన్నమయ్య జిల్లా మొలకలచెరువు మండలం కొర్తికోట సమీపంలో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డారు. వివరాలిలా ఉన్నాయి. కొర్తికోట సమీపంలోని ప్రభావతి కోళ్ల ఫాం ఇన్‌చార్జ్‌గా బాలసుబ్రహ్మణ్యం (35) మూడేళ్లుగా పనిచేస్తున్నారు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏమైందో ఏమో తెలియదు కానీ కోళ్ల ఫాం సమీపంలో శనివారం ఉరి వేసుకున్నాడు. స్థానికులు గమనించి 108 సిబ్బందికి సమాచారమందించారు.

అంబులెన్స్ రావడానికి ఆలస్యమవుతుందని హుటాహుటిన ట్రాక్టర్‌లో సమీపంలోని ఎన్పీకుంట ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే బాలసుబ్రహ్మణ్యం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.